జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi


సంపుటి :04 సంచిక :09 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 24 అక్టోబర్ 2025






## అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు : ఎంపీ లక్ష్మణ్

2లో..



# వర్ష ప్రభావ పరిస్థితులపై చంద్రబాబునాయుడు ఆరా

**దుబాయయ్ నుంచి మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్**

**జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరు**

అమరావతి: దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీస్తున్నారు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.



# అబుదాబిలో పలువురు పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ

**బిజీబిజీగా చందబ్రాబు రెండోరోజు పర్యటన**

**అమరావతి:** రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు.అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం ఛైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు,

టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది.అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం



**బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయనగరం:** బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

**'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.**

**పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది**

**పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం**



**ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు.**

హైదరాబాద్:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" మిగతా 2లో

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

**ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**



అమరావతి:హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.



2లో..

## రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

**ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు**

**కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు**

**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం**



**పజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

2లో..

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు



### హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

2లో



### వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

2లో



### కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

2లో



### ముంబైలో అగ్ని ప్రమాదం

2లో

## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్: నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

అమరావతి: కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

అమరావతి: సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరఫున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన ప్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర వ్వహిస్తున్నట్టు చెప్పారు.

## అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు : ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి పాలనలో ఐఏఎస్ అధికారులు భయపడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. వారి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తేస్తున్నారని మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్ తీసుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. 'మంత్రులు ఒత్తిడికి లొంగకపోతే వాళ్లని బలి చేస్తారా..?' అని ఆయన దుయ్యబట్టారు. 'మీ స్వార్థం కోసం అధికారులని వేధిస్తారా..?' అని లక్ష్మణ్ ఘాటుగా విమర్శించారు. ఇంకా విచారణ పేరుతో సీనియర్ ఐఏఎస్ అధికారిని వేధించడం తగదని ఆయన హితవు పలికారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే ఇన్నిరోజులు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను ఆయన నిలదీశారు.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం



అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్ .జూబ్లీహిల్స్

బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, అప్పుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు



భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్నీ కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ–కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# వైకాపాపై విమర్శలు చేసి ..ఇప్పుడు చేస్తున్నదేమిటి

**రాజమండ్రి:** వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా నకిలీ మద్యం విచ్చలవిడిగా విక్రయిచారని ఎండగట్టిన టిడిపి, ఇతర కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత తామేమీ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నకిలీ మద్యం గుట్టురట్టు అవడంతో అధికార పార్టీ పరిస్థితి పరనింద, ఆత్మస్తుతిలా మారింది. అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం కలకలం రేపింది. ఈ వ్యాపారంలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ వ్యవహారాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. సిటీ ఎంఎల్ఎకు అత్యంత సన్నిహితులలో ఒకరైన ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి మజ్జి రాంబాబు సిండికేట్ సభ్యునితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంభాషణలో నగరం, రూరల్‌లో మద్యం సరఫరా, అక్రమ అమ్మకాలు, పర్మిట్‌లపై సిండికేట్ నిర్ణయాలు, మద్యం బాటిల్‌పై ధరలు ఎలా పెంచాలి, బెల్ట్ షాపులు ఎలా నిర్వహించాలి, ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఎలా ఇవ్వాలి, ఎవరికి ఎంత శాతం ఇవ్వాలి, ఎలా అడ్డగోలుగా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించాలి అనే అంశాలతో పాటు ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసులు పెడితే సామూహికంగా ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ఏకంగా బైలా రాసుకుంటామని సెలవిచ్చారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్‌కు సంబంధించి 39 షాపు నిర్వాహకులు, యజమానులు సమావేశానికి హాజరు కావాలని ఆ సంభాషణ సారాంశం. జిల్లావ్యాప్తంగా 125 వైన్‌షాపులకు, మరో 25 బార్ అండ్ రెస్టారెంట్‌లకు దశలవారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం విదితమే. గడిచిన ఏడాది కాలంగా ఈ షాపులకు అనుబంధంగా బెల్ట్‌షాపులు నిర్వహించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనేది సుస్పష్టం. ఈ అక్రమాలకు భరోసా ఇచ్చేలా అధికార పార్టీ నేత తెలపడం చర్చనీయాంశంగా మారింది. పాలక పెద్దల కనుసన్నలలోనే పాలక పెద్దల కనుసన్నల్లోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందనేది సుస్పష్టం. తాజా ఘటనతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడం ఖాయమని తేటతెల్లమవుతోంది. ఈ నేపథ్యంలో మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ తనదు కాదంటూ సమాధానం ఇచ్చారా.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అదే నిజమైతే ఎవరనేది వెల్ల డించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. టిడిపి సిటీ అధ్యక్షునిగా ప్రకటిం చినప్పటికీ మజ్జి రాంబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. నగర ఎంఎ ల్ఎకు అత్యంత సన్ని హితుడు కావడంతో ఆయనపై రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి కుట్ర చేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియాతో లింకులు కలిగి ఉంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది. మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం రాజకీయ పెద్దల కనుసన్నలలోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందని సుస్పష్టం. ఈ ఉదంతంపై తొలుత మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఈ ఆడియోను బహిర్గతం చేయడంతో పాటు మరుసటి రోజు పోలీసు ఉన్నతాధికారులను కలిసి సిండికేట్ అక్రమాలపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మజ్జి రాంబాబు సైతం మీడియా ముందుకు వచ్చి తాను మాట్లాడలేదని ఎఐ టెక్నాలజీని వినియోగించుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ వాపోయారు. తన రాజకీయ భవిష్యత్తుపై దురుద్దేశంతోనే మార్గాని భరత్ రామ్ ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. ఈ సమావేశం నిర్వహించిన హోటల్లోనే మద్యం సిండికేట్ సైతం సమావేశం అయింది.

# స్వర్ణముఖి నదికి జలకళ

**ఉదయం ప్రతినిధి అక్టోబర్ 23**



కార్తీక మాసంలో పవిత్ర స్వర్ణముఖి నది నీటి ప్రవాహంతో పరవళ్ళు తొక్కుతోంది. ప్రతి ఏడాది కార్తీక మాసంలో స్వర్ణముఖి నది హారతులు ఇవ్వడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో గత మూడు రోజుల నుంచి గడచిన ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా స్వర్ణముఖి నదిలో నీరు ప్రవహిస్తోంది. దీంతో భక్తులు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం కు వచ్చే భక్తులు, స్థానికులు బ్రిడ్జిపై నుంచి సెల్ఫీలు, ఫోటోలు దిగుతున్నారు.

# ఫణీంద్రా...పూజలెలా!

**ఉదయం ప్రతినిధి అక్టోబర్ 23**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో 25న నాగల చవితి వేడుకలు జరపనున్నారు. సన్నిధి వీధిలోని తిరుమంజన గోపురానికి వెళ్లే మార్గాన్ని ఆనుకుని ఉన్న రుద్ర పాదాలు నాగదేవత శిలల వద్ద పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ఏపుగా పిచ్చి మొక్కలు పెరగడంతో భక్తులు వెళ్లేందుకు వీల్లేని పరిస్థితి ఆలయ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది

## అనారోగ్యంతో పగిడిరాయి మాజీ సర్పంచ్ జనార్ధన్ మృతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల పగిడిరాయి గ్రామ మాజీ సర్పంచ్ జనార్ధన్ అనారోగ్యంతో గురువారం రోజున మృతి చెందాడు.అనారోగ్య సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న మాజీ సర్పంచ్ జనార్ధన్ గురువారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.పగిడిరాయి మాజీ సర్పంచ్ జనార్ధన్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,మాజీ జెడ్పిటిసి పగిడిరాయి జగన్నాథ్ రెడ్డి,జడ్పిటిసి పులికొండ నాయక్,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి,ఎంపీపీ సలహాదారులు శభాష్ పురం హనుమంతు,తుగ్గలి శ్రీనివాస రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాతన మోహన్ రెడ్డి తదితర మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక దీపం పూజ సామాగ్రి పంపిణీ

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**





సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాలలో ఆదరణకు నోచుకోని ఆలయాలను గుర్తించి ఆదరించడమే లక్ష్యమని దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు పలు గ్రామాలలో గల దేవాలయాలకు కార్తీక దీపం పూజ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ భక్తిని పెంపొందించేందుకు మారుమూల గ్రామాల్లో దుప దీప నైవేద్యాలకు నోచుకోనటువంటి దేవాలయాలకు కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందించి కార్తీక మాసంలో ప్రతిరోజు నిత్యం పూజ జరిగే విధంగా ఉండాలని ఉద్దేశంతో దేవాలయాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది నంద్యాల జిల్లాకు వంద దేవాలయాలను గుర్తించి పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి, మండల కమిటీ సభ్యులు సుబ్బరాయుడు స్వామి, నరసింహ, గోవిందు స్వామి, ఓబులేసు, సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ యొక్క ట్రస్టు ద్వారా సామూహిక వరలక్ష్మి వ్రతాలు, దేవాలయాలకు విగ్రహాల వితరణ, సామూహిక అక్షరాభ్యాసం, విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు ఇలాంటి అనేక కార్యక్రమాలు దాతల సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమ మద్యపాన నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార కార్యక్రమం






**కల్లూరు అర్బన్ నంద్యాల ఉదయం న్యూస్**

కల్లూరు అర్బన్ నంద్యాల చెక్ పోస్ట్ దివ్య వైన్ షాప్ వద్దకు వెళ్లి అక్రమ మద్యపాన నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్యం నాణ్యతను యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించిన పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి గారు, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాస రావు గారు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు నియోజకవర్గ ముస్లిం మైనారిటి అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్,తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్ గారు,అర్బన్ యూనిట్ ఇంచార్జి జనార్ధన్ ఆచారి గారు,శేఖరప్ప,సర్కార్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# విధులు నిర్వర్తిస్తూ మరణించిన, రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగా కోసం కల్పించాలి,

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




. ఎమ్మిగనూరు పట్టణంలో 12,వ పిఆర్సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం ధర్నా: ఏఐటీయూసీపురుపాలక సంఘంలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన మరియు రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను వీధిలోకి చేర్చుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం రోజున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. లిఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శివ అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి ఎల్లప్ప, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజయేంద్ర పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని వారు తెలిపారు నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెల్లగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత పథకాలు అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేసి డబ్బులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, 12వ పిఆర్సి నీ ప్రకటించి మధ్యంతర భృతి 30% ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ విస్తీర్ణాన్ని బట్టి కార్మికుల నిష్పత్తినీ పెంచాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలనీ లేనిపక్షంలో దశలవారీగా పోరాటాలకు సిద్ధమవుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఏఐటీయూసీ నాయ కులు ఖాజా, నరసింహులు, భీముడు, వీరేష్,నరేస్, యోహాను, నాగప్ప,విక్రమ్ చిన్న రంగడు ,హరిప్రసాద్, ఖలీల్,మార్టిన్,ఆశాజ్యోతి,సుమాంజలి రాజా ఆనంద్,తదితరులు పాల్గొన్నారు

# జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ ఖచ్చితంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**




మహానంది మండలంలో పైలట్ ప్రాతిపదికన జరగనున్న జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు ఖచ్చితత్వంతో, సమయపాలనతో సాగేందుకు సంపూర్ణ శిక్షణతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2027 జనాభా లెక్కల ముందస్తు సెన్సిటైజేషన్ కార్యక్రమాలపై నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా సమావేశంలో కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే 2027 జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు అత్యంత ప్రాధాన్యమైనవని, సెన్సస్ ప్రక్రియలో ఎన్యుమరేటర్‌లు, సూపర్వైజర్‌లు సంపూర్ణ శిక్షణ పొంది ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పనిని సమయపాలనతో, నిర్దిష్ట విధానంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించి పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. వచ్చే నెల 10 నుండి 30 వరకు మొదటి దశగా ఇళ్ల జాబితా మరియు ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు తెలియజేసి, ఈ దశకు అవసరమైన డిజిటల్ అసిస్టెంట్లకు ముందస్తు శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్, జిల్లా గణాంక అధికారి పోతల మోహనరమణ, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ మాధురి పాల్గొని సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రీ-టెస్ట్ కార్యకలాపాల లక్ష్యాలు, విధానాలు, సమయపాలన, మరియు డేటా సేకరణలో అనుసరించాల్సిన ప్రమాణాలపై సవివరంగా చర్చించారు. గణాంక అధికారి పోతల మోహనరమణ మాట్లాడుతూ, సెన్సస్ కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్నాయని, అందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లు, డేటా ఎంట్రీ టూల్స్ వినియోగంపై అధికారులు, డీలింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించామని తెలిపారు. రాబోయే ప్రధాన జనాభా లెక్కల 2027 సన్నాహక దశలో ఈ ప్రీ-టెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.లిజిల్లాలో జనాభా లెక్కల ముందస్తు పరీక్ష కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సమన్వయం, శిక్షణ, క్షేత్ర స్థాయి వ్యూహాల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం చివర్లో జిల్లా అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి, క్షేత్రస్థాయి అమలు పద్ధతులు, సాంకేతిక సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు.



## అప్పా సుగుణాకర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

శస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న అప్పా సుగుణాకర్ ను పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు పరామర్శించారు.గురువారం రోజున బోడబండ పుణ్యక్షేత్రం నందు కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవానికి ఉప్పర్లపల్లె గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కే.ఈ శాంబాబు అప్పా వారి నివాసం నందు అనారోగ్యంతో శాస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న అప్పా సుగుణాకర్ ను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీసి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పా వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఇడీ కళాశాలల తీరు అధ్వానం....

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బాలు మాట్లాడుతూ....లి కళాశాలలో తరగతులు నిర్వహించకుండా బ్లాక్ టీచింగ్ నిర్వహించకుండగా వ్యాపారమే దెయ్యంగా పనిచేస్తున్న బీఇడి కళాశాలలు అడ్మిషన్స్ కూడా అక్రమంగా 40వేల నుండి 50 వేల వరకు అమ్ముకుని సొమ్ము చేసుకొని దండుకుంటున్నారు.... అదేవిదంగా అనేక కళాశాలలు ఒకటే భవనంలో 3 కళాశాలలు నడుపుతున్న యూనివార్సిటీ ఎలా అనుమతులు ఇస్తారని వారు ప్రశ్నించారు. అలాగే కనీస సౌకర్యాలు లేకున్నా కళాశాల యాజమాన్యం కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా గుర్తింపులు ఇవ్వడానికి సిఫార్సు చేయడం దారుణమని అన్నారు. వెంటనే నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దాదాపు జిల్లా కేంద్రంలో ఉన్న బీఇడీ కళాశాలలు గుర్తింపులను రద్దు చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %DSF% నాయకులు రవి అర్జున్ నాగేష్ పవన్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పెద్ద మున్సిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ - మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల స్థానిక పెద్ద మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన భోజన నిర్వహణ తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు అవుతోందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, నాణ్యతలో లోపాలు ఉన్నా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా విద్యార్థినీ విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, రుచిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల డీఈవో జనార్ధన్ రెడ్డి , మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉర్దూ డిఐ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, అక్టోబర్ 23 :**



సత్తెనపల్లి డివిజన్ ఇంచార్జి, వైద్యాధికారి డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలోని స్కానింగ్ కేంద్రంలో గురువారం ఆకస్మిక తనిఖీ జరిగింది. పి సి పి ఎన్ డి టి చట్టప్రకారం పాటించాల్సిన నిబంధనలు, రికార్డులు పరిశీలించారు. గత గత కొన్ని రోజులుగా డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మ ఆధ్వర్యంలో అమరావతి, అచ్చంపేట, సత్తెనపల్లి లోని పలు గవర్నమెంట్ మరియు ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలు చట్ట ప్రకారం అన్ని నియమాలు పాటించాలన్నారు. తనిఖీల్లో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కనిపించడం లేదా ?

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

రాష్ట్రంలో దాదాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు.అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వర్తింపజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు.అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, . అలాగే అన్న క్యాంటీన్ల అన్న



క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా అలాగే ప్రస్తుత కాలం డ్రోన్లు ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు.రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వైసిపి ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకే సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పని పాట లేకుండా చాలా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాళ్లను నమ్మే స్థితిలో లేరని సూర్యనారాయణ రెడ్డి అన్నారు

## డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి తెలుగుదేశం అధిష్టానం నుంచి పిలుపు?

**ఉమ్మడి కడప జిల్లాలో హాట్ టాపిక్ గా మారిన బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్**

**ఇంచార్జ్ ఎవర్నేది శేషప్రశ్న?**

**ఐ వి ఆర్ సి సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి 80 శాతం మెజార్టీ**

**విజయవాడలో మకం వేసిన సూర్యనారాయణ రెడ్డి**

**అధిష్టానం పిలుపు కోసం ఎదురుచూపు**

**సూర్యనారాయణ రెడ్డి మద్దతుగా రంగంలోకి చిత్తూరు టిడిపి నేతలు**

**పావులు కదుపుతున్న కాంట్రాక్టర్ల లాబీ**

**మరోవైపు పగ్గాలు చేజారి పోకుండా రితేస్ రెడ్డి ప్రయత్నాలు**

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు టిడిపి ఇన్చార్జ్ నియామక వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది ఇన్చార్జిగా ఎవరిని నియమిస్తారు అనే దానిపై కడప జిల్లాలో చర్చ జరుగుతుంది అధిష్టానం పిలుపుతో ఇప్పటికే విజయవాడలో మకాం వేసిన సూర్యనారాయణ రెడ్డి అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు కాంట్రాక్టర్ల లాబిని రంగంలోకి దింపినట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాక చిత్తూరు జిల్లాకు చెందిన కొందరు టిడిపి ముఖ్య నాయకులు సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా నిలిచారు మరో వైపు ప్రస్తుత బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పగ్గాలు చెజారి పోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామన్నారాయణ రెడ్డి తన మామ కావడం ఆయనకు కలిసి వచ్చే అవకాశంగా చెప్పవచ్చు కాగా బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేదు ఇప్పుడు బద్వేలు నియోజకవర్గం వైసీపీకి



కంచుకోటగా మారింది ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బద్వేలు అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిపెట్టారు ఇంచార్జ్ మార్పు తప్పదని తెలుగుదేశం పార్టీ వర్గాలు చెబుతున్నాయి అయితే దివంగత మంత్రి బిజీ వేముల వీరారెడ్డి కుటుంబం నుంచి ఇంచార్జ్ పగ్గాలు లాకున్నట్లు కాకుండా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించింది అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గానికి చెందిన కడప డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని తెరపైకి తీసుకువచ్చారు సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా ఉమ్మడి కడప జిల్లాలోని పలువురు కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం అదేవిధంగా ప్రస్తుత నియోజకవర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్న దివంగత మంత్రి వీరారెడ్డి మనవడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డిని ఎంపిక చేసి అభిప్రాయ సేకరణ చేస్తుంది గత పది రోజులుగా సర్వే జరుగుతుంది సర్వే నివేదిక ఇప్పటికే ముఖ్యమంత్రి వద్దకు చేరినట్లు తెలిసింది దీంతో ఒక్కసారిగా బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో చర్చ మొదలైంది సమన్వయకర్తగా ఉన్న రితేష్ రెడ్డికి ప్రమోషన్ ఇస్తారా ? లేక సూర్యనారాయణ రెడ్డి కి ఇన్చార్జిగా నియమిస్తారా? అనే విషయం స్పష్టం కావడం లేదు కాగా సూర్యనారాయణ రెడ్డి అంది వస్తున్న ఇంచార్జి పదవిని వదులుకునేందుకు సిద్ధంగా లేరు అధిష్టానం ఆదేశిస్తే ఇంచార్జ్ తీసుకుంటామని ఇప్పటికే సూర్యనారాయణ రెడ్డి చెప్పడం జరిగింది ఇప్పటికే ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లా టిడిపి ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు ఒక మహిళ మంత్రి సూర్యనారాయణరెడ్డికి మద్దతు ప్రకటించినట్లు సమాచారం అంతేకాక కాంట్రాక్టర్ల లాభి కూడా సమర్ధవంతంగా ఉపయోగించుకున్నట్లు సమాచారంఅధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ పగ్గాలు చేపడుతా అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పగ్గాలు చేపడుతాను అని డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టంచేశారు కాగా సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే తెలుగుదేశం పార్టీలో చేరేందుకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు గా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం అలాగే తెలుగుదేశం పార్టీలోని అసమ్మతి వర్గం కూడా సూర్యనారాయణ రెడ్డి వర్గములో చెరెందుకు ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారు కాగా కడప జిల్లాలోని కొందరు కూటమి ఎమ్మెల్యేలు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి ఇవ్వాలని మద్దతు ఇచ్చినట్లు సమాచారం ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

# ధ్యానంతోనే ఆరోగ్యం పదిలం

**బోడబండ పుణ్యక్షేత్రం నందు కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్యాంబాబు.**

**పిరమిడ్ నిర్మాణదాత శింగంశెట్టి గురునాథ్ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.**

తుగ్గలి:ఉదయం న్యూస్:




ధ్యానంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబు తెలియజేశారు.గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్ల పల్లె గ్రామ సమీపంలో గల బోడబండ పుణ్యక్షేత్రం నందు 60 లక్షల నిధులతో నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు ప్రారంభించారు.ఉప్పర్లపల్లి గ్రామానికి విచ్చేసిన పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబుకు ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,అప్పా ప్రభాకర్ లు పూల బోకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం బోడబండ పుణ్యక్షేత్రం నందు తిమ్మప్ప, పకీరప్ప తాతను దర్శించుకున్నారు. అనంతరం శింగంశెట్టి గురునాథ్ సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం పిరమిడ్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధ్యానం చేయడం అలవర్చుకోవాలని తెలియజేశారు. ధ్యానం చేయడం జీవితంలో ఒక భాగం కావాలని సభాముఖంగా ఆయన తెలియజేశారు.అనంతరం ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధ్యాన పిరమిడ్ కేంద్రం నందు రెండు నిమిషాలపాటు ధ్యానాన్ని నిర్వహించారు.అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం నందు చైతన్య భగవద్గీత పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.చివరిగా శింగంశెట్టి గురునాథ్ దంపతులను ఎమ్మెల్యే శాలువాను కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంత గొప్ప ధ్యాన పిరమిడ్ కేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించినందుకు దాత శింగంశెట్టి గురునాథ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను ఎమ్మెల్యే తెలియజేశారు.ఇటువంటి పిరమిడ్ నిర్మాణాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు.అనంతరం పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి హాజరైన ప్రజల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబశివరెడ్డి,ప్రమోద్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,ట్రైబల్ వెల్ఫేర్ సలహాదారులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, ఉప్పర్లపల్లి సొసైటీ డైరెక్టర్లు రాంపురం భీమలింగప్ప, చిన్న పెద్దయ్య,ఉప్పర్లపల్లె నీలా ప్రసాద్, నీలా మనోహర్,ఈశ్వరయ్య విశ్వనాథ్, విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి,పోస్ట్ వెంకటేష్,జగన్,జొన్నగిరి బాలన్న,మిద్దె వెంకటేశ్వర్లు,సర్పంచ్ ఓబులేసు,కోటేష్ గౌడ్,రాము నాయక్,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,ఉప్పర్లపల్లె వీఆర్వో రాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శి శరన్, సచివాలయ సిబ్బంది,ఉప్పర్లపల్లె సొసైటీ కార్యాలయ సిబ్బంది,తదితర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బద్వేల్ నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి కోరారుబద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడం వలన సంభవించే ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయమ్మ సూచించారు.వాగులు, వంకలు, చెరువులు, నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రజలు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించేటప్పుడు రోడ్లు దాటడం చెట్ల కింద నిలబడటం, విద్యుత్ తీగల కింద ఉండడం చేయరాదన్నారు. రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు సైడ్ కాలవల దగ్గర ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధిత అధికారులకు గాని పార్టీ నాయకులకు గానీ తెలియజేయాలని సూచించారు.

## బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పరామర్శ

బద్వేలు ఉదయం ప్రతినిధి



గోపవరం మండలం వద్దే అగ్రహారానికి చెందిన మాజీ జెడ్పిటిసి వేముల రమణయ్య కుమారుడు వెంకటేష్ ఇటీవల మరణించారు. మరణ వార్త తెలుసుకుని బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ గురువారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను వెంకటేష్ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్తూ అన్ని విధాలా ఆదుకుంటామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపవరం జడ్పిటిసి జయరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఎంపీపీ కొండయ్య వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి గోపవరం సొసైటీ అధ్యక్షుడు టెంకాయల నాయుడు మల్లెకొండ చైర్మన్ మల్లెం కొండయ్య .. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం:

సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



గుర్తుతెలియని అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు గురుకృప జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన.

వన్ టౌన్ ఎస్ఐ జమీరుద్దీన్, సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ ఓదేలు.

ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి శర్మ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయము న్యూస్



రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం రామడుగు మండలం వెదిర రైతు వేదిక ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ- టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందని..రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 ను బోనస్ గా ఇస్తుందన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో పదార్థాలతోనే టూత్‌పేస్ట్...

మన ఆరోగ్యాన్ని కాపాడడంలో నోటి శుభ్రత కూడా చాలా ముఖ్యం. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలంటే మంచి టూత్‌పేస్టు ఎంచుకోవాలి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న టూత్‌పేస్టులన్నీ కూడా కెమికల్స్‌తో తయారైనవే. అలాంటి వాటి బదులు ఇంట్లోనే సహజ పదార్థాలతో టూత్‌పేస్టుని తయారు చేసుకోవచ్చు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ముందు రోజుల్లో.. ఇదివరకటి రోజుల్లో చాలా మంది నోటిని క్లీన్ చేసేందుకు వేప పుల్లలు, బొగ్గుపొడి, ఇతర పదార్థాలు వాడే వారు. అవి రాను రాను కష్టంగా ఉండేది. ఆ తర్వాత ఈజీగా దొరికే టూత్‌పేస్టులకి అలవాటు పడ్డాం. కానీ, ఇప్పుడు చాలా పేస్టులు కెమికల్స్‌తో తయారవుతున్నాయి.

కెమికల్స్ టూత్‌పేస్టుతో.. మనం ప్రతిరోజూ వాడే టూత్‌పేస్టుల్లో చాలా కెమికల్స్ ఉంటున్నాయి. ఇవి నీటి ద్వారా కడుపులోకి వెళ్ళి ఎన్నో ఆరోగ్య సమస్యలకి కారణమవుతున్నాయి. ఈ విషయం తెలియకుండానే మనం టూత్‌పేస్టుని వాడుతున్నాం.

వచ్చే సమస్యలు.. మనం మార్కెట్లో కొనుక్కుని వాడే టూత్‌పేస్టుల్లో కెమికల్స్‌తో పాటు ఓ రకమైన తీపి పదార్థం ఉంటుంది. వీటి వల్ల అవి తియ్యగా ఉంటాయి. అయితే, వీటిని వాడడం వల్ల దంత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దంతక్షయం, పళ్ళ సమస్యలు, చిగుళ్ళ సమస్యలన్నీ వస్తాయి. ఈ పేస్టు పిల్లలకి, పెద్దలకి ఎవరికీ మంచిది కాదని గుర్తుపెట్టుకోండి.మనమే ఇంట్లోనే ఏంచక్కా టూత్‌పేస్టుని వాడుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.





టూత్‌పేస్టు తయారీకి కావాల్సిన పదార్థాలు.. బేకింగ్ సోడా 4 టేబుల్ స్పూన్లు, కొబ్బరి నూనె 2 టేబుల్ స్పూన్లు, 10 నుండి 15 చుక్కల మింట్ ఆయిల్, ఉప్పు కొద్దిగా తయారు చేయడం ఎలా.. కంటెయినర్ తీసుకుని ఉప్పు, బేకింగ్ సోడా కలపాలి. అందులోనే 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె కలపండి. కొబ్బరినూనె ఉప్పు, బేకింగ్ సోడా రెండు పేస్టులా అయ్యేలా చేస్తుంది. ఇవి నేచురల్ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. తాజాదనం కోసం 10 నుండి 15 చుక్కల పిప్పరమెంట్ ఎసెన్షియల్ వేసి బాగా కలపండి. ఇంకేం పేస్టు సిద్ధమైనట్లే. అయితే, ఇది వాడే ముందుగా మీ డాక్టర్‌ని కలవండి. ఆ తర్వాతే ఈ నేచురల్ టూత్ పేస్టు వాడండి.

# మీ పిల్లలకు ఏడాదిన్నర దాటిందా..



చిన్నారుల వయస్సు పెరుగుతున్న కొద్దీ.. వారి పోషక, ఆహార అవసరాలు కూడా పెరుగుతుంటాయి. పిల్లల అభివృద్ధికి, పెరుగుదలకు ప్రతి నెలా వారి ఆహారంలో అందించాల్సిన పోషకాలనూ పెంచుతూ ఉంటాయి. పిల్లలు పెరిగేకొద్దీ వారి అభిరుచులు, ఆహార ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయి. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలు రోజు మొత్తం ఆడుకుంటూ, అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు. వీళ్లు రోజంతా యాక్టివ్‌గా, ఉత్సాహంగా ఉండటానికి వారికి అవసరమైన పోషకాలను అందిస్తూ ఉండాలి. మీ చిన్నారికి ఏదాడిన్నర కంటే ఎక్కువ వయస్సు ఉంటే.. వారి డైట్‌లో ఎలాంటి ఆహారాన్ని చేర్చాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఈ వయస్సులోని పిల్లలు దాదాపు అన్న ఆహారాలను తినవచ్చు. మీ బిడ్డ ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండటానికి రోజుకు మూడు పూట్ల భోజనం, రెండు సార్లు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్ ఇవ్వవచ్చు.

**చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని మెరుగుపరుస్తాయి, అన్నారోగ్యాలు దరిచేరకుండా రక్షిస్తాయి.**







పాల ఉత్పత్తులు.. ఏడాదిన్నర వయస్సు ఉన్న పిల్లలకు.. వారి డైట్‌లో పాలు, పెరుగు, జున్ను, పాశ్చరైజ్డ్ చీజ్ వంటి ఏదైనా పాల ఉత్పత్తులను రోజూ ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు సర్వింగ్స్‌లో ఇవి వారికి అందిచవ్చని అంటున్నారు. మీరు వారికి హెల్తీగా, టేస్టీగా పాలు ఇవ్వడానికి మిల్క్ షేక్స్, స్ట్రాబెర్రీ షేక్, అంజీర్ మిల్క్ షేక్, ఆప్రికాట్ క్రీమ్ వంటివి పెట్టండి. వీటిని తినిపించిన తర్వాత పిల్లలలో ఏవైనా అలెర్జీ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వారికి ఇవి పెట్టడం మానేయండి. అమెరికన్ కాలేజ్ ఆఫ్ అలర్జీ, ఆస్తమా ఇమ్యునాలజీ ప్రకారం, మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో దాదాపు రెండు, మూడు శాతం మందిలో పాల అంటే అలెర్జీ ఉంటుంది.

తృణధాన్యాలు పెట్టండి.. ఏడాదిన్నర పిల్లలకు రోజుకు కనీసం 90 గ్రాముల తృణధాన్యాలను ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు. చక్కెర తక్కువగా ఉండే, ఫైబర్ ఎక్కువగా ఉండే తృణధాన్యాలను వారి డైట్‌లో చేర్చండి. ఓట్స్, రాగి, సజ్జలు, బియ్యంను వారికి ఆహారంగా ఇవ్వవచ్చు.

ప్రొటీన్.. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలకు వారి డైట్‌లో ప్రొటీన్ ఎక్కువగా చేర్చాలని నిపుణులు అంటున్నారు. ప్రొటీన్ చిన్నారుల ఎదుగుదలకు సహాయపడుతుంది. మీ చిన్నారులకు పౌల్ట్రీ, సీఫుడ్, బీన్స్, బఠానీలు, సోయా ఉత్పత్తులు, విత్తనాలు, నట్స్ చేర్చండి.పండ్లు, కూరగాయలు.. మీ చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని మెరుగుపరుస్తాయి, అన్నారోగ్యాలు దరిచేరకుండా రక్షిస్తాయి.

# బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు కోసం బ్రీథింగ్ వర్కౌట్స్ చాలా హెల్ప్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల దృష్టిని మెరుగుపరచడమే కాకుండా, ఏకాగ్రతను కూడా పెంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచి బరువుని తగ్గించడంలో మీకు సాయపడే బ్రీథింగ్ వర్కౌట్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో వాటి వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

కపాలభాతి.. కపాలభాతి చేయడం వల్ల చాలా మంచి బెనిఫిట్స్ ఉన్నాయి. వీటిని చేయడం వల్ల మంచి పాజిటీవ్ రిజల్ట్స్ ఉంటాయి. జీర్ణ క్రియ పెరిగి జీర్ణ సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

నాడి శోధన.. శరీర కుడి, ఎడమ వైపులా బ్యాలెన్స్ చేయడంలో ఈ బ్రీథింగ్ వర్కౌట్ హెల్ప్ చేస్తుంది. బాడీని క్లెన్స్ చేస్తుంది. జీర్ణక్రియని ప్రేరేపించి కణాలకు ఆక్సిజన్ అందించి శరీరాన్ని పునరుద్ధరిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

భస్త్రికా ప్రాణాయామం.. బాడీ సెల్యూలార్ స్థాయిలో జీవక్రియను పెంచే శక్తివంతమైన బ్రీథింగ్ వర్కౌట్. ఇది వేడిని ఉత్పత్తి చేస్తుంది. శరీర శక్తిమార్గాలను తెరుస్తుంది. దీని వల్ల స్టబర్న్ ఫ్యాట్ కూడా కరుగుతుంది. దీని వల్ల మీ బాడీ, బ్రెయిన్‌కి ఎనర్జీ అందుతుంది.

అగ్నిసార క్రియ.. ఈ బ్రీథింగ్ వర్కౌట్ చేయడం వల్ల ఉదర కండరాలని బలపరుస్తుంది. ఇది జీర్ణ రుగ్మతలను తగ్గించడంలో సాయపడుతుంది. పొత్తికడుపులో వేడి అగ్నిని ఉత్పత్తి చేయడం ద్వారా పొత్తికడుపులో అదనపు కొవ్వుని బర్న్ చేస్తుంది. ఇది బాడీలో ఆక్సిజన్



ప్రవహాన్ని పెంచి జీవశక్తిని పెంచుతుంది. ముందుగా నెమ్మదిగా ఊపిరి పీల్చుకుని నోరు మూయాలి. గొంతులో మెల్లిగా హమ్మింగ్ చేయాలి. మీ వేళ్ళలో ఈ ధ్వని యొక్క కంపనాలు అనుభూతి చెందడానికి ప్రయత్నించండి. ఇది జీవక్రియని మెరుగుపరుస్తుంది. దీని వల్ల బాడీ ఫిట్‌గా మారుతుంది.

# పొట్టలో గడబిడే..!





వర్షాకాలంలో ప్రకృతి.. వర్షపు చినుకులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షం కురిస్తే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సీజన్‌లో టేస్టీ.. టేస్టీ.. ఫుడ్ తినాలనే కోరికలు ఎక్కువగా ఉంటాయి. అయితే, వర్షాకాలం ఆనందాన్నే కాదు.. రోగాలనూ వెంట తీసుకొస్తుంది. ఈ సీజన్‌లో అనారోగ్యాలు, అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదలకు అనువుగా ఉండే కాలం. ఇది మనం తీసుకునే ఆహార పదార్థాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. తేమ పెరగడం వల్ల, రోజూ తినే పండ్లు, కూరగాయలపైనా.. బ్యాక్టీరియా పెరుగుతూ ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది, జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. వర్షాకాలం మీరు ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలో ప్రముఖ ఆయు ర్వేద వైద్యులు కపిల్ త్యాగీ మనకు వివరించారు.

అరటిపండ్లు.. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లను ఏ సీజన్‌లోనైనా తినవచ్చు, కానీ మీరు అరటిపండ్లను సాయంత్రం, రాత్రి పూట, ఖాళీ కడుపుతో తింటే మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో అజీర్ణం, దగ్గు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట అరటిపండ్లను తినకపోవడమే మంచిది. ఇది శరీరంలో కఫా దోషాన్ని తీవ్రం చేస్తుంది. శ్లేష్మం పెంచుతుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. వర్షాకాలంలో అరటిపండు తినాలంటే.. ఉదయం పూట తినండి.



వంకాయ.. వంకాయలు బర్నింగ్ సెన్సేషన్, గ్యాస్ సమస్యను కూడా పెంచుతాయి, కాబట్టి వర్షాకాలంలో వంకాయలో కీటకాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పొరపాటున మీరు వంకాయలతో పాటు ఈ కీటకాలను తింటే.. మీకు వాంతులు, దురద, అలెర్జీ, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంది. వంకాయలో అల్కలాయిడ్ ఉంటుంది. వర్షాకాలంలో దాని ఆమ్ల స్థాయి గణనీయంగా పెరుగుతుంది. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది.



టమాటా, అల్లం.. వర్షాకాలంలో టమాటా ఎక్కువగా తింటే.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే, దీనిలో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, అల్లం కూడా తక్కువగా తీసుకోవాలి. ఇది కడుపులో గ్యాస్, చికాకును పెంచుతుంది.

ఆకు కూరలు.. వర్షాకాలం పాలకూర, బచ్చలికూర వంటి ఆకు కూరలు తినే ముందు జాగ్రత్త వహించాలి. అధిక తేమ కారణంగా.. ఈ ఆకులపై బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. వీటిని సరిగ్గా శుభ్రం చేయకుండా తీసుకుంటే.. జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. ఇవి వండే ముందు నీటితో బాగా శుభ్రం చేయండి.

క్రూసిఫెరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కుటుంబానికి చెందిన కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. అయితే, వర్షాకాలంలో తక్కువగా తీసుకుంటేనే మంచిది. ఈ కూరగాయలలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుం టుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది.

బెర్రీలు.. వర్షాకాలం స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ వంటి బెర్రీలలో ఫంగస్ గ్రోత్ ఎక్కువగా ఉంటుంది. కలుషితమైన బెర్రీలు తింటే జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

# మాడిన గిన్నెలని వీటితో తోమితే...

మనం సాధారణంగా వంట చేసినప్పుడు కొన్ని కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. వీటిని క్లీన్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి వాటిని ఈజీగా ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. గిన్నెలు తోమడం కష్టంగా ఫీల్ అవుతుంటారు చాలా మంది. అయితే, ఇవి ఎక్కువగా మాడిపోయి జిడ్డుగా ఉంటే వాటిని తోమడం మంటే మరీ చిరాగ్గా ఉంటుంది. కానీ, మన వంటగదిలోని కొన్ని చిట్కాలు పాటిస్తే సమస్యని దూరం చేస్తుంది.



నిమ్మరసం.. నిమ్మరసం కూడా మరకల్ని క్లీన్ చేయడంలో చాలా బాగా పనిచేస్తుంది. మరకలు ఉన్న పాత్రలకి నిమ్మరసం రుద్దండి. అలానే కాసేపు నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో వాటిని క్లీన్ చేయండి. చూడండి మీ గిన్నెలు తళతళ మెరుస్తాయి.

టామాటో సాస్.. ఇక స్టీల్ పాన్స్‌ని క్లీన్ చేయడంలో టమాటో సాస్ బాగా పనిచేస్తుంది. ఓ చెంచా టమాట కెచప తీసుకుని మురికిగా ఉన్న బౌల్స్‌కి రుద్ది రాత్రంతా అలానే ఉంచండి. ఇందులోని యాసిడ్ మొండి మరకలని క్లీన్ చేస్తుంది.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలతో కూడా గిన్నెల్ని క్లీన్ చేయొచ్చు.











ఇందుకోసం ఉల్లిపాయ తొక్కల్ని నీటిలో వేసి మరిగించి 20 నుంచి 30 నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత ఈ నీరు పోసి డిష్ సోప్‌తో రుద్ది క్లీన్ చేయాలి.

వెనిగర్.. ఇక గిన్నెల్లో మురికిని క్లీన్ చేయడంలో వెనిగర్ చక్కగా పనిచేస్తుంది. ఓ కప్పు వెనిగర్ తీసుకుండి. దానిని పాన్‌లో వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే డిష్‌ని సబ్బుతో క్లీన్ చేయండి. దీని వల్ల సమస్య తగ్గుతుంది.

ఉప్పు, బేకింగ్ సోడా.. ఉప్పు, బేకింగ్ సోడాలని చక్కని క్లీనింగ్ ఏజెంట్ అని చెప్పొచ్చు. వీటిని వాడడం వల్ల మరకలు తగ్గుతాయి. వంట సోడా గిన్నెలపై ఉన్న మరకలని క్లీన్ చేస్తుంది. ఈ బేకింగ్ సోడాని నీటితో కలిపి పేస్టులా చేయాలి. తర్వాత పాన్‌ని ఈ పేస్ట్‌తో రుద్ది కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి.

కార్బోనేటెడ్ డ్రింక్స్.. చాలా మంది కూల్‌డ్రింక్స్‌ని తాగుతుంటారు. కానీ, వీటిని క్లీనింగ్ సెక్షన్‌లోనూ వాడొచ్చు. వీటిని మాడిపోయిన గిన్నెల్లో పోసి బాగా ఉడికించాలి. ఉడికిన తర్వాత దించి డిష్ వాష్ స్క్రబ్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల కచ్చితంగా మాడిపోయిన గిన్నెలు చక్కగా క్లీన్ అవుతాయి.

# కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే !



పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్‌ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం

తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు.

ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

## పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల

**నంద్యాలలో ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్**




**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిష్ణాతులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్,డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఏం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు.అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఎం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధ్యాన సాధన కార్యక్రమం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ రిటైర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వై. రోషి రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ అండ్ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు 30 నిమిషాల పాటు ధ్యానం చేశారు. కార్యక్రమం శుక్రవారం, శనివారం కూడా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి హుస్సేన్ భాష మాట్లాడుతూ మనసు సమతుల్యంగా ఉండాలి అంటే ప్రతిరోజు ధ్యానము జపము వంటివి సాధన చేయడం ద్వారా మనసు శుభ్రపడుతుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం బుచ్చయ్య మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన భౌతిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడి విద్యార్థినీ విద్యార్థులు చదువులపై ఏకాగ్రత సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. పద్మ, డాక్టర్ కే. రాజన్న, శ్రీ ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి, శ్రీ ఎస్. పూర్ణేశ్వర్ రెడ్డి, శ్రీమతి టి. ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ వై. కిరణ్ కుమార్, కుమారి షాహిదా, శ్రీమతి మీనాక్షి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరువేలు తగ్గిన బంగారం ధరం

### అంతర్జాతీయ పరిణామాలతో తగ్గుదల



హైదరాబాద్: రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. ఒక్క రోజులోనే ఆరు వేల రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెటర్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం రూ.1, 27, 200కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 16, 600కి చేరింది.

అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్ (31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది. 4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రూ.2 వేలు తగ్గి రూ.1.80 లక్షలకు చేరుకున్నాయి. 2013 తర్వాత ఈ రెండు లోహాలు ఒక్క రోజులో ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. ఈ రెండు లోహాలు గరిష్టాలకు చేరువు కావడం, అంతర్జాతీయంగా డాలర్ తిరిగి బలోపేతం కావడం, పలు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లబడడం అంతర్జాతీయ విపణిలో బంగారం ధర పతనానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మంగళవారంతో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.6 వేలు తగ్గింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.మరోవైపు విజయవాడలో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,200కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం

## భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

### ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి



వాషింగ్టన్: సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాలలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం...



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా తొలిదశలో ఐదు మెడికల్ కళాశాలలను విజయవంతంగా ప్రారంభించి నేటికీ ఆ కళాశాలలో వైద్య విద్య కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో దుర్మార్గమైన చర్య అని, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ నందు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుడు నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మరియు వైసిపి కౌన్సిలర్లు మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వైద్య సేవలను అందించేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తొలి దశలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని మెడికల్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో వాటిని కూటమి ప్రభుత్వం కొనసాగించకుండా అడ్డుకుంటూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు.ఈ ఉద్యమానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ పూర్తి మద్దతును ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ లు సాదిక్ బాష, సమ్మద్, ఆరీఫ్ నాయక్, కలామ్ ,బాషా, తమీమ్, మజీద్, వైసీపీ నాయకులు అనిల్‌అమృతరాజ్,మున్నయ్య,కన్నమ్మ,,లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, కత్తి శంకర్, దండే సుధాకర్, గన్ని కరీం, మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, సోహెల్ రానా, జుబేర్, చాంద్ బి, కుమ్మరి రాముడు, ఎర్రన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రేణూ డెసిషన్ వెనుక రీజనేంటి?



ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన రేణూ దేశాయ్, పవన్ కళ్యాణ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలు పుట్టాక ఆయన్నుంచి విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. పవన్ తో విడాకుల తర్వాత పూణెలో సెటిల్ అయిన రేణూ, ఎప్పుడూ ఏదొక విషయంతో వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. గత కొంతకాలంగా యాక్టింగ్ కు దూరంగా ఉంటూ వస్తున్న రేణూ, మొన్నా మధ్య రవితేజ హీరోగా వచ్చిన టైగర్ నాగేశ్వరరావు మూవీలో కనిపించి ఆడియన్స్ ను అలరించిన విషయం తెలిసిందే.టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని, ఎక్కడ చూసినా తానే కనిపిస్తున్నానని, ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తానని అన్నారు. కానీ టైగర్ నాగేశ్వరరావు వచ్చి రెండేళ్లవుతుంది, అప్పట్నుంచి తాను మళ్లీ స్క్రీన్ పై కనిపించలేదని, గతంలో తనను విమర్శించిన వారెవరూ తనకు క్షమాపణలు చెప్పలేదని, మాట్లాడేవాళ్లు ఎలాగైనా మాట్లాడతారని, అందుకే తాను వాటిని పట్టించుకోనని, యాక్టింగ్ పై ఉన్న ఇష్టం వల్లే తాను ఆ సినిమా చేశానని, కానీ యాక్టింగే తన టార్గెట్ కాదని, ఒకవేళ యాక్టింగే తన టార్గెట్ అయితే తాను హీరోయిన్ అయనప్పటి నుంచి ఇప్పటివరకు సినిమాలు చేస్తూనే ఉండేదాన్నని, దాంతో తనకెంతో మంచి పేరు వచ్చుండేదని ఆమె పేర్కొన్నారు.పవన్ నుంచి విడిపోయాక రేణూ పిల్లలతోనే ఉంటుంది తప్పించి మరో పెళ్లి చేసుకోలేదు. అందరిలానే తనక్కూడా ఓ తోడు కావాలని భావించిన రేణూ కరోనా టైమ్ లో ఓ వ్యక్తితో నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. కానీ పవన్ ఫ్యాన్స్ దాటికి తట్టుకోలేక ఆమె తన ఎంగేజ్‌మెంట్ ను కూడా క్యాన్సిల్ చేసుకున్నానని ఎన్నో సార్లు చెప్పుకొచ్చారు. ఎంగేజ్‌మెంట్ ను క్యాన్సిల్ చేసుకున్నప్పటికీ తనకు రెండో పెళ్లి ఆలోచన ఉందని రేణూ పలుసార్లు చెప్పారు.అలాంటి రేణు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాను ఒక సంవత్సరం మాత్రమే ఇలా ఉంటానని, ఆ తర్వాత సన్యాసం తీసుకుని ఆశ్రమానికి వెళ్లే అవకాశాలున్నాయని హింట్ ఇచ్చారు రేణూ. అయితే రేణూ సన్యాసం తీసుకోవాలని ఎందుకు అనుకుంటున్నారనే విషయాన్ని మాత్రం బయటపెట్టలేదు.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది.తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే.అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అద్దం పడుతుంది.తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు %-%కాదల్ టూ కల్యాణం%-, -%అవల్%-, -%నెట్రికన్%- ,-% ది విలేజ్%-% లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి.అందులో %-%ది విలేజ్ %-%అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# శృతి మించుతున్న సోషల్ మీడియా







గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి.

హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు సోషల్ మీడియ అప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

# అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్

పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు.

ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్‌డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్‌కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్‌గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్‌గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్‌డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది.రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మరింత స్టార్‌డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.

# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్



బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.



# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి



నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,